




అర్జీలకు పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావతం కాకుండా సంతప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ యం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జెడ్పి సిఇఒ బి.చిరంజీవి, మెప్మా, గహ నిర్మాణసంస్థ, ఐసిడిఎస్ పీడీలు రవీంద్ర, వెంకటదాసు, సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి గంగాభవాని, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనకదుర్గా భవాని, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్ ఉన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్


రాజన్న కాదు.. మోడీ రాజ్యం సాగుతోంది..!

ప్రపంచ కార్మిక దినోత్సవం 'మేడే', ప్రచార భేరి సందర్భంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. స్థానిక ఎబిఎం కాంపౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సుందరయ్య బొమ్మ, గాంధీ బొమ్మ మీదుగా నర్తకి సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ ప్రాంతం ఎరుపెక్కింది. నర్తకి సెంటర్‌లో జరిగిన సభలో సిపిఎం, సిపిఐ అగ్రనేతలు పాల్గొన్నారు.

- ఆపార్టీలు బిజెపికి ఊడిగం చేస్తున్నాయి
- జగన్ భవిష్యత్తు ప్రజలు
- ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తాం
- ప్రచార భేరి ముగింపు సభలో వక్తలు



అభివాదం చేస్తున్న సిపిఎం. సిపిఐ నేతలు



నెల్లూరు నగరంలో భారీ కార్మిక ప్రదర్శన దృశ్యం

ప్రజాశక్తి-ప్రతినిధి నెల్లూరు


రాజన్న రాజ్యం తెస్తామని చెబుతోన్న జగన్ రాష్ట్రంలో మోడీ రాజ్యం సాగిస్తున్నారని సిపిఎం, సిపిఐ నేతలు విమర్శించారు. జగనే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటిస్తున్నారని, జగన్ భవిష్యత్తు ప్రజలేనన్నారు. 'మోడీని సాగనంపాలి, దేశాన్ని కాపాడాలి" అంటూ గతనెల 14 నుంచి 30 వరకు నిర్వహించిన ప్రచార భేరి ముగిసింది. ఈ సందర్భంగా నగరంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నర్తకీ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పాల్గొని మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మేడే ఉత్సవం కాదని, దీక్ష దినమన్నారు. సమరశీల పోరాటాలకు నాందిపలికేదినమన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జన్మదినం కావడంతో శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ స్థాయిలో మోడిని సాగనంపుతామని, దేశాన్ని రక్షించడానికి ప్రచారభేరి నిర్వహించామన్నారు. ఇప్పటికే ఎనిమిది సంవత్సరాలు మోడీని చేశారని, ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు.

దేశంలో ప్రతిపక్షాలు మాట్లాడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. రాహుల్ గాంధీ మోడీని విమర్శించారని, చివరి సభ్యత్వం రద్దు చేశారన్నారు. కేరళకు చెందిన సిపిఎం రాజ్యసభ సభ్యుడు అమిత్‌షాను విమర్శించారని రాజ్యసభ చైర్మన్ నోటీసులు జారీ చేశారన్నారు. ఆయనేమన్నా బడిపంతులా అన్నారు. దేశంలో ప్రతి పౌరునికీ ప్రశ్నించే హక్కు ఉంటుందని దీనిని గుర్తుచేసు కోవాలన్నారు. ప్రపంచ మంతా మేడే జరుపుకుంటుందని, మేడేకు మోడీ కనీసం శుభాకాంక్షలు చెప్పలేదన్నారు. ఢిల్లీలో మల్లయోధులు ఒలంపిక్స్ పతకాలు సాధించి మన్నలు పొందారని, . ఎనిమిది రోజుల నుంచి పోరాటం చేస్తున్నారని, రాష్ట్రపతి, ప్రధానీ నోరు విప్పడంలేదని విమర్శించారు. మోడీ జమానాలో కీచకులు ఎక్కువైపోయారన్నారు. జనవరి నుంచి చెబుతున్నారని, ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ఆడపిల్లలు న్యాయం కోసం పోరాటం చేస్తుంటే సిగ్గులేదా అన్నారు. తప్పుచేసిన వారిచేత రాజీనామా చేయించమంటే ఎందుకు చేయడం లేదన్నారు. 2024లో మోడీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో బిజెపికి ఏమీ లేదని చెబుతున్నారని, వైసిపి, టిడిపి, జనసేనలు ప్రాణం పోస్తున్నాయన్నారు. ఇక్కడ కుస్తీపడుతూ ఢిల్లీకి వెళ్లి దోస్తీ చేస్తున్నారన్నారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ. బేబి, మాట్లాడుతూ ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులకు ప్రతినిధిగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతున్నారని, సామాన్య,పేద, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని, ఆయనను సాగనంపే వరకు సిపిఎం, సిపిఐ పోరాటం ఆగదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, బిజెపి ప్రభుత్వంలో కార్మికులు, కర్షకులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారన్నారు. కేరళలోని పేపర్ మిల్లును ప్రయివేటీకరించడానికి ప్రయత్నం చేస్తే దానిని కేరళ ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. విశాఖపట్నంలో ఉక్కుపరిశ్రమలను రక్షించుకోడానికి అక్కడ కార్మికులు, ప్రజలు పోరాటం చేస్తున్నారన్నారు. కేరళ విమానాశ్రయాన్ని ప్రయివేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే తామే కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినా వినడం లేదన్నారు. కార్మికులు చికాగో నగరంలో పోరాటం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాలను జిఒలతో కాలరాస్తుందన్నారు. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి 12 గంటలకు చేస్తే కార్మికులు సంఘటితంగా తిప్పికొట్టారన్నారు.

ప్రభుత్వానికి చెబితే వినదని, పోరాటాల ద్వారానే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ దేశవ్యాపితంగా మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నారన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం పనిచేయకుండా 30 మంది కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారన్నారు. అదానీకి దేశంలోని పోర్టులు, విమానాశ్రయాలు, మైన్స్ మొత్తం కట్టబెడుతున్నారన్నారు. 30 మందిలో ఒక్క విజయ్‌మాల్యా మినహా అందరూ గుజరాత్‌కు చెందిన మోడీ మిత్రులేనన్నారు. తాజాగా 1.80 లక్షల జిఎస్‌టి వసూలు చేశామని కేంద్రం గొప్పలు చెబుతుందని, ఇది పేదల ప్రజల మెడలువంచి వసూళ్లు చేసిందన్నారు. ఇందులో ఎంత మంది పెద్దలు జిఎస్‌టి ఎంతో తేల్చాలన్నారు. తాను సన్యాసినని, బిడ్డలు లేరని, నాకెందుకు డబ్బు అంటూ చెబుతున్నారని, మోడీకి 30 మంది బిడ్డలున్నారని విమర్శించారు. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలు తీవ్రంగా మోసం చేస్తుందన్నారు. తన కేసుల నుంచి బయటపడడానికే మోడీకి దాసోహం అయ్యారన్నారు. ప్రజల సొమ్మును కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారన్నారు. దేశంలోని పోర్టులకు అదానీకి కట్టబెట్టడానికి మత్తుపదార్థాలు సముద్రమార్గంలో రవాణా చేయడానికేనన్నారు. ఒక పోర్టులో 30 వేల కోట్ల రూపాయలు విలువైన డ్రగ్స్ ఉన్నాయన్నారు. గ్యాస్, పెట్రోల్, ధరలు భారీగా పెంచి సామాన్యుల జీవితాలను అతలాకుతం అయ్యాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిందని, మూడు రాజధానుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ దేశవ్యాపితంగా కలిసి పనిచేస్తుందన్నారు. కింద స్థాయి నుంచి దేశ స్థాయి వరకు కలిసి పనిచేస్తామన్నారు. ఎప్పుడూ లేని విధంగా కార్యకర్తలు, నాయకులు కలిసి పనిచేస్తున్నారన్నారు. ఈ సభకు సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శిలు మూలం రమేష్, దామా అంకయ్య అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవాస్తవాలు రాయడం సరికాదు : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు :పభుత్వం పలు పథకాలను రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తుందని, అయితే కొన్ని పత్రికలు పనికట్టుకొని తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నాయంటూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అకాల వర్షాల వల్ల పంటలకు నష్టం జరిగితే ఆ సీజన్ లో రైతులకు నష్ట పరిహారం అందజేసి ఆదుకున్నారా అని ప్రశ్నించారు. ఓ పత్రిక కరువు మండలాల ప్రకటించలేదని రాయడం విచిత్రంగా ఉందన్నారు. కేవలం ప్రభుత్వం మీద బురద చల్లేందుకు అసత్యాలు రాస్తున్నారన్నారు. ఇది సరికాదన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

వైసిపి పాలనపై ప్రజలకు విశ్వాసం : మానుగుంట

ప్రజాశక్తి -కందుకూరు : సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం ఉందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం పట్టణ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహీధర్ రెడ్డి మాట్లాడారు. కందు కూరులో గహసా రథులు ప్రతి గహాన్ని 99.4శాతం సందర్శించారని తెలిపారు. ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి గహసారథులకు, మండల కన్వీనర్లకు ,పార్టీ శ్రేణులకు కతజ్ఞతలు తెలిపారు. చీమల వెంకట రాజా, నక్కల శ్రీను, ముప్పవరపు కిషోర్, వరికూటి కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో సచివాలయాల్లో కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. రికార్డులు పరిశీలించారు. విధులు సక్రమంగా నిర్వహించనవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్, ఒకటో సచివాలయం కార్యదర్శి మహేష్, రెండో సచివాలయం కార్యదర్శి అనూష ఉన్నారు.

పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

కందుకూరు : స్థానిక టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ అసెస్మెంట్, అక్రెడిటేషన్ చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన న్యాక్ పీర్ టీమ్ బందం కళాశాలకు ఈ నెల 4,5 తేదీల్లో రాబోతుందని కళాశాల ప్రిన్సిపాల్ యం రవి కుమార్ తెలిపారు. ఈ నెల 4న మధ్యాహ్నం 2.00 గంటలకు కళాశాల పూర్వ విద్యార్థులతో న్యాక్ పీర్ టీమ్ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమవుతారని తెలిపారు.

విరాళం అందజేత

కందుకూరు :మండలంలోని వడ్లమూడివారి పాలెంలో ఈ నెల 2వ తేదీ నుంచి 4 వరకూ జరిగే అహో బిలం లక్ష్మీనరసింహ స్వామి, దత్తాత్రేయ స్వామి, గరుత్మంతుడు విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వానికి రూ. 50000 విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని టిడిపి నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ విరాళం ఇచ్చారు.

8 నుంచి సమ్మర్ క్యాంప్

ఉలవపాడు :'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉలవపాడు శాఖా గ్రంథాల యంలో విద్యార్థులతో నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, మొదలగు పుస్తకాలు చదివించి వారితో నీతి కథలు రాయించారు. ఈ నెల 8వ తేదీ నుంచి 16వరకు (40 రోజులు) విద్యార్థు లకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని అర్జీలు

కందుకూరు :స్థానికపురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి -12 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్.మనోహర్ తెలిపారు. సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

శంకరయ్యకు నివాళి

పొదలకూరు : మండలంలోని మహమ్మదా పురానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పల్లా శంకరయ్య (62) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శంకరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ మంత్రి వెంట టిడిపి నాయకులు అడపాల సుధాకర్ రెడ్డి, పొదలకూరు టిడిపి మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, శివారెడ్డి,సుబ్బారెడ్డి,రషీద్, రవి,కష్ణ, హనుమారెడ్డి, బిజ్జం సుబ్బరామి రెడ్డి, కండే మస్తానయ్య, అజయ్ రెడ్డి ఉన్నారు.

విగ్రహాల ఆవిష్కరణ

పొదలకూరు :మండలంలోని మొగళ్లూరులో విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం, మరొకటి సీనియర్ రాజకీయ నేత, తోడేరు కాకాణి రమణారెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. సర్పంచ్ ఆకుల లక్ష్మి, మండల నాయకులు గంగిరెడ్డి పాల్గొన్నారు.

అజయ్‌కుమార్‌కు ఆత్మీయ సన్మానం

నెల్లూరు :జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధిగా నియమితులైన వేములపాటి అజయ కుమార్‌కు ఆత్మీయ సన్మాన నిర్వహించారు. సోమవారం నగరంలోని మినీబైపాస్, అన్నమయ్య సర్కిల్ ప్రాంతంలోని తేజేస్వి గ్రాండ్ లో జనసేన శ్రేణులు, చిరంజీవి యువత శ్రేణుల ఘనంగా నిర్వహించారు.

అంబరాన్నంటిన 'మేడే' సంబరాలు



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

నెల్లూరు : మేడే స్ఫూర్తిని కొనసాగిద్దామని సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు కార్మికులకు పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సోమవారం నగరంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శెట్టిగుంట రోడ్డు ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ షేక్ ఖాజారహంతుల్లా వర్ధంతిని పురస్కరించుకొని మజ్జిగ చలివేంద్ర, పుచ్చదబ్బల పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ షేక్ మస్తాన్‌బీ పాల్గొన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మున్సిపల్ మస్టర్ కార్యాలయాల వద్ద ఘనంగా అరుణ పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. కోటమిట్ట, పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న వెహికల్ షెడ్ వద్ద జెండా ఆవిష్కరణలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.చంద్రారెడ్డి, సిఐటియు నెల్లూరు నగర అధ్యక్షులు ఎ శ్రీనివాసులు మాట్లాడారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎం సునీల్, ఎం అశోక్, శ్రీనివాసులు, రమేష్, లోకేష్ పాల్గొన్నారు

రూరల్ మండల పరిధిలో : రూరల్ మండలం పొట్టేపాలెం దేవరపాలెం ములుముడి సౌత్ మోపూరు కందమూరు, పాత వెల్లంటి కొత్త వెల్లంటి, మట్టెంపాడు దొంతాలి, మాదరాజ గూడూరు గ్రామాల్లో మే డే వేడుకలు నిర్వహించారు. సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సిపిఎం సీనియర్ నాయకులు పొట్టి పాలెం చంద్రమౌళి ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, దేవరపాలెం గ్రామంలో అల్లాడి గోపాల్ ఈ శరత్ బాబు ఎగోలు భాస్కర్ సాంబయ్య శివకుమార్, ఆటో యూనియన్ నాయకులు ఎస్ అమర్నాథ్, ములిముడి గ్రామంలో ఎస్కే అబ్దుల్లా ఏ అనిల్, ఎస్కే అమీర్ భాష, సౌత్ మోపూర్ గ్రామంలో బాలు ఆదిశేషయ్య జానా లక్ష్మీ ప్రసాద్ అచ్చి అనంతయ్య కందమూరులో పర్చూరు ప్రభాకరయ్య బెజ్జం బాబిరెడ్డి పోలేపల్లి పెంచలయ్య, పాత వెల్లంటి గ్రామంలో పల్లవరపు చెంచయ్య, వి రామ చంద్రయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, పాదర్తి మస్తాన్, పాదర్తి మస్తానయ్య, పాదర్తి మదన్ తేజ, పాదర్తి కిష్టయ్య, పాదర్తి నారాయణ, చిరంజీవి కొత్త వెల్లంటి గ్రామంలో పూడిపర్తి జనార్ధన్ మాలికల చెంచురామయ్య, గంగాల వెంకట రమణయ్య, మట్టంపాడులో గుంటి నాగరాజు, ఎన్‌వి రమణయ్య, సిహెచ్ రామయ్య ,సిహెచ్ పెంచలయ్య ,ఎ రత్తయ్య ,దొంథాలిలో శ్రీపతి వెంకయ్య ,శ్రీపతి దయాకర్ ,శ్రీపతి వెంకట శేషయ్య ,శ్రీపతి చిన్న వెంకయ్య ,కొర్ర పాపయ్య ,శ్రీపతి వరదయ్య, మాదరాజ గూడూరులో ఎం పెంచలయ్య ఎం పుల్లయ్య గంప సుధీర్ దక్కా సురేష్ పాల్గొన్నారు. 16వ డివిజన్‌లో భవన నిర్మాణ నగర కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జెండావిష్కరణ చేశారు. 36వ డివిజన్ బొల్లినేని సెంటర్‌లో జెండా ఆవిష్కరణ చేపట్టారు రూరల్ కార్యదర్శి బత్తల కిష్టయ్య , అల్లాడి గోపాల్ , ఈశ్వరయ్య , యు గోపాల్ ,ఎస్ కె భాషా బాయ్, పాల్గొన్నారు. అనంతరం మజ్జిగ చలివేంద్రను ఏర్పాటు చేశారు. టిటిడి కళ్యాణ మండపం వద్దనున్న ఆటో స్టాండ్ వద్ద అల్పాహార విందు ఏర్పాటు చేశారు. 30వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నగర్‌లో జెండాల ఆవిష్కరణ జరిగింది. 20, 21డివిజన్‌లో వేడుకలు నిర్వహించారు. ఉమ్మారెడ్డిగుంట, పోలేరమ్మ గుడి సెంటర్,రవీంద్రనగర్ ఆటో స్టాండ్ , డీమార్ట్ ఆటో స్టాండ్, వనంతోపు ఆటో స్టాండ్ నక్కల గుంట,తదితర ప్రాంతాల్లో కొండాయపాలెం శాఖల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్‌మాట్లాడారు. సుధాకర్ జెండా ఆవిష్కరణ చేశారు. 20,21 డివిజన్ కార్యదర్శులు రమణయ్య, పోతురాజు శ్రీనివాసులు. డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దేవతాటి సతీష్, డబ్బుగుంట శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు ఆశ మణి, ముని అయోధ్య, సిపిఎం నాయకులు ఆర్ మోహన్, ఆర్‌టిసి రమణయ్య గోపి,రత్నం, శ్రీనివాసులు ఎస్.రమణయ్య ఉన్నారు. 30వ డివిజన్ కొత్తూరు శాఖ ఆధ్వర్యంలో శ్రామిక నగర్, కొత్తూరు, రామకోటయ్య నగర్‌లో జెండాలు ఆవిష్కరించారు. శ్రామిక నగర్ మజ్జిగ, స్వీట్లు సమోసాలు పంపిణీ చేశారు. 29వ డివిజన్‌లో మస్టర్ పాయింట్ వద్ద జెండావిష్కరణ చేశారు. 11వవ డివిజన్; నవలాకులతోట 1,2,3 డివిజన్లలో వేడుకలు జరిగాయి. మద్రాసు బస్టాండ్ వద్ద జెండా వావిష్కరణ చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య పాల్గొని మేడే విశిష్టతను వివరించారు. కిన్నెర కుమార్, కొండా ప్రసాద్ ఆటో కార్మిక సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కె శాంసన్ ఎం. సుధాకర్, రసూల్ ఉన్నారు.

యుటిఎఫ్ కార్యాలయంలో..యుటిఎఫ్ భవన్‌లో జెండాను ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వివి శేషులు అధ్యక్షతన మేడు వేడుకలు జరిగాయి. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు, యుటిఎఫ్ సీనియర్ నేతలు పి బాబు రెడ్డి మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్‌వి. చలపతి శర్మ, జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, కోశాధికారి ఎ. మురళీధర రావు, జిల్లా కార్యదర్శులు ఎన్. సురేంద్రబాబు, మధుసూదన్ రావు, బాలరాగయ్య, జి. దయాకర్ ఉన్నారు.

ఆజాద్ సెంటర్‌లో : ఆజాద్ సెంటర్‌లో జెండా ఆవిష్కరణ జరిగింది. నేతలు సయ్యద్ సిరాజ్ మేడే ప్రాము ఖ్యతను వివరిం చారు. సిపిఐ నాయకులు షాన్వాస్, అజీజ్, గోపాల్, మున్నా, వెంకటేశ్వర్లు, అహ్మద్, గౌస్, జలీల్, ముస్తాక్, కరీముల్లా, మధు, సుల్తాన్ పాల్గొన్నారు.

కందుకూరు : సిపిఎం కార్యాలయం పై జెండాను సీనియర్ నేత ముప్పరాజు కోటయ్య ఆవిష్కరించారు. అంబేద్కర్ బొమ్మ వద్ద ఉన్న జెండాను ఎస్‌కె మునవర్ సుల్తానా, ఉప్పు చెరువు జెండాను టీ వెంకటరావు, సుందరయ్య నగర్ జెండానును ఎస్కే మల్లికా ఆవిష్కరించారు. సిఐటియు ఆధ్వర్యంలో వివిధ కార్యా యాల వద్ద జెండా ఆవిష్కరణ జరిగాయి. ఆటో కార్మికుల ర్యాలీ కోటారెడ్డి హాస్పిటల్ వద్ద ఉన్న ఆటో స్టాండ్ నుంచి ర్యాలీ చేపట్టారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అక్కడ జరిగిన సభలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ఎ గౌస్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టి ఆదాం, జి వెంకటేశ్వర్లు, ముప్పరాజు కోటయ్య, చీదెళ్ల సుబ్బారావు ఉన్నారు. సివిల్ సప్లైస్ ముఠా కార్మికుల జెండా ఆవిష్కరణ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి మాట్లాడారు. కారుస్టాండ్ వద్ద సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్కే సల్మాన్ మాట్లాడారు. ఇరిగేషన్ కార్యాలయం వద్ద డి రామ్మూర్తి మాట్లా డారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం వద్ద ముప్పరాజు కోటయ్య మాట్లాడారు. ఆటో కార్మికుల వద్ద ఎస్ఎ గౌస్ మాట్లాడారు. ఎస్‌డబ్ల్యు జెండా వద్ద ఆర్ రమణయ్య మాట్లాడారు. ఎం ప్రసాద్; బి శ్రీను, ఎం రవి, ఎస్కే సుభాని, యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు లాజర్, శివ, మల్లికార్జున్, రామ్, తుల్లా వేమూరి వెంకటేశ్వర్లు, ఎఎస్ రావు, డి శేషమ్మ, వడ్డేముక్కల రమణమ్మ కొండమ్మ పాల్గొన్నారు.

గుడ్లూరు : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. బడాయి మిట్ట సెంటర్‌లో సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకులు కె రమణారెడ్డి, ఆటో స్టాండ్‌లో సిఐటియు జెండాను గుండె మాడుగుల కోటేష్ ఎగురవేశారు. గుడ్లూరులో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆటోలతో పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. నాయకులు నాయకులు ఎం జాలయ్య, పూసల పాలయ్యదామా కష్ణయ్య, జి స్టాలిన్, సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, ఎన్ తిరుపాలు, మహిళ నేతలు ఎవ్ విజయ, పి కొండమ్మ, నారాయణమ్మ, శారద, సిఐటియు ఆటో యూనియన్ నాయకులు, గద్దె జాషువా గడ్డం రాజేష్, బి మాధవ రావు, ఓంకార్, ఎవ్‌కె షరీఫ్, మన్నెం సుబ్రమణ్యం, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు డి సీతా రామ్ ఉన్నారు.

బహుజన టీచర్స్ అసోసియేషన్, మెకానిక్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమవారం మేడేను పురస్కరిం చుకుని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె మోహన్ రావు మాట్లాడారు.

ఉలవపాడు : సిఐటియు ఆధ్వర్యంలో సింగరాయకొండ ఆటో స్టాండ్ వద్ద ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఎస్.కె సుల్తాన్ భాషా ఆవిష్కరించారు. కరేడు ర్యాంపులోని పిటిపి ఫ్యాక్టరీ వద్ద సిఐటియు జెండాను ఆ యూనియన్ మాజీ అధ్యక్షుడు చిలకపాటి మాలకొండయ్య, అంగన్వాడీ వర్కర్స్‌ను జెండాను సిహెచ్ ఇందిరావతి ఆవిష్కరిం చారు. వరిగచేను సంఘంలోని సిపిఎం జెండాను మండల నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు, బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం జెండాను ఎస్.డి జహీర్ బాషా ఆవిష్కరించారు. సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జివిబి కుమార్, సిఐటియు మండల కార్యదర్శి ఎస్.డి.బాషా మాట్లాడారు. సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షులు వాకా. లతారెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.డి జహీర్ , ఎం కోదండరాం, రాజారాం పల్లపు సుల్తాన్, ఆంటోని, నెల్లూరు శ్రీను, సిపిఎం నేతలు వెంకటేశ్వర్లు, నాగార్జున ఉన్నారు.

పొదలకూరు : సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఆటో కార్మికులు, కార్మిక వర్గ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి మనోహర్ మాట్లాడారు. సిఐటియు నాయకులు అంగన్వాడీ నాయకురాలు స్వర్ణలత ఆశా వర్కర్ల నాయ కురాలు లక్ష్మి ఆటో డ్రైవర్ల సిఐటియు నాయకుడు రాఘవులు మస్తానయ్య శ్రీనివాసులు, హమాలీ నాయకులు అంకయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు నిర్వహిం చారు. ఆ శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు, న్యాయవాది అలగర్ల నాగేంద్ర సాయి నిమ్మ మార్కెట్ వద్ద జెండా ఎగురవేశారు. ర్యాలీ నిర్వహించారు. లీలామోహన్, పొదల కూరు ఎఐటియుసి మండల అధ్యక్షులు మంగళ పూడి పెంచలయ్య, గౌర వాధ్యక్షులు వన్నెం రంగయ్య, మంగళపూడి గోపీ, కార్తిక్, బిరదవోలు మస్తానయ్య, విజయ భాస్కర్, పెంచలనరసయ్య ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని నరుకూరు సెంటర్‌లో సోమవారం జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా అధ్యక్షతన, కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో వేడుకలు జరిగాయి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాటారి అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. ర్యాలీ చేపట్టారు. మజ్జిగ చలివేంద్ర ప్రారంభించారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, కాల్తిరెడ్డి రవణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు పరశు రామయ్య, ట్రెజరర్ శివ, గోపి, గణేష్, వెంకట శేషయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పచ్చ మధు, రైతు సంఘం మండల కార్యదర్శి వేగూరు శంకరయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మారుబోయిన వెంకట శేషయ్య, అన్నం పుట్టయ్య, డివైఎఫ్ఐ అధ్యక్షులు మున్నా, వెంకటేష్, రైల్వే ముఠా వర్కర్స్ నాయకులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం :వలేటివారిపాలెంలో సోమ వారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను గ్రామరెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు కామినేని నాగూర్, పంచాయితి కార్యాలయం వద్ద జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సరస్వతి, అంకభూపాలపురం రోడ్డులో సిపిఎం జెండాను వివిపాలెం మండల శాఖ కార్యదర్శి మాదాల రమణయ్య ఆవిష్కరించారు. తొలుత తహశీల్దార్ కార్యాలయం నుంచి పంచాయతి కార్యాలయం వరకు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు కెవిపిఎస్ మండల అధ్యక్షులు మంగి జక్రయ్య అధ్యక్షత వహించారు. సభలో ఎపి రైతుసంఘం నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య ,సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఆర్ సరస్వతి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం జయలక్ష్మి, సచివాలయ ఉద్యోగుల సంఘం జెఎసి అధ్యక్షులు డి రవికుమార్ఎ ఎపిఎస్‌ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గాజులవర్తి సురేష్ సభలో మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు, సహాయ కార్యదర్శి పత్రి భాస్కరరావు, ఆశ వర్కర్స్ నాయ కులు గడ్డం చంద్రకుమారి, కెవిపిఎస్ నాయకులు గుండ్లతోటి మాధవమూర్తి, పివి రామారావు, వ్య.కా. సంఘం దువ్వూరు జాన్, డిఎం రాయుడు, ప్రజానాట్య మండలి నాయకులు పొందూరి కొండమ్మ, సిహెచ్ ఇందిరావతి, విఆర్ఎలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో : 26.వ డివిజన్ లో మే డే సందర్భంగా వేదయపాలెం,జ్యోతి నగర్,వేదయపాలెం రైల్వే స్టేషన్,డ్రైవర్స్ కాలనీ బిట్ 1 అయ్యప్పగుడి ఆటో స్టాండ్‌లో సిపిఎం , సిఐటియు, జెండాలు ఆవిష్కరణ చేశారు. మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు , సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ , రూరల్ కమిటీ సభ్యులు సంపత్ కుమార్ , సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ ,రంగయ్య ,26వ డివిజన్ శాఖ కార్యదర్శి ఎస్‌కె. కాలేషా , కష్ణ ,వెంకటేశ్వర్లు, డ్రైవర్స్ కాలనీ ఇర్ఫాన్ ,ఎండి బాబు, ముజాహరు, మస్తాన్, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప గుడి ట్రాలి స్టాండ్ మురళి , శంకర్ ,పర్వీనమ్మ ఉన్నారు.

11వ డివిజన్‌లో : 11వ డివిజన్లో మేడే సందర్భంగా పలు పలు ప్రాంతాల్లో సిఐటియు, ఆటో యూనియన్ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు పి.సూర్యనారాయణ, నారా యణ, శివకుమారి, ఎం.శ్రీమన్నారాయణ ఆవుల పెంచలయ్య ,పసుపులేటి మల్లికార్జున, రవి,కర్తం.బాబు, జి.మురళి,కె. సుబ్బారావు, బి వెంకటేశ్వర్లు, ఐ.శేషయ్య, కత్తి. చిన్న, కె.ఆనంద్, సాయి గణేష్, ఆటో యూనియన్ భవన నిర్మాణ సంఘ కార్మికులు పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో : ఆరో డివిజన్ సిపిఎం ఆఫీస్ సెంటర్, శెట్టిగుంట రోడ్డు సెంటర్, వీవర్స్ కాలనీ, ఆటో స్టాండ్ సెంటర్, పార్క్ సెంటర్ ప్రాంతాల్లో పతాకా విష్కరణ ఆవిష్కరించడం జరిగింది. శాఖ కార్యదర్శి కె. చెంగయ్య,ప్రజా సంఘాల నాయ కులు ఎ. నాగయ్య, పి.నాగరాజు, నరసింహ, సుందర్ రాజన్,డి. తిరుపాల్,ఏ. రమణయ్య, ఆటో కార్మికులు సిహెచ్ రమణయ్య ఉన్నారు.

నెల్లూరు జెవివి ట్రస్టులో

నెల్లూరు జెవివి ట్రస్టులో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జెండాను ట్రస్టు చైర్మన్ చంద్ర రాజగోపాల్ ఆవిష్కరించారు. మజ్జిగ చలివేంద్రాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రారంభించారు. జయరామిరెడ్డి, నరసింహారెడ్డి, నగేష్, యు.వి. రమణయ్య, కె.కోటేశ్వరరావు, కరుణ, మహేష్ పాల్గొన్నారు.

బుజబుజనెల్లూరులో :భగత్ సింగ్ కాలనీ. వికలాంగ గులకాలనీ. శివాజీ నగర్. ర్యూన్సీ కాలనీ. మెయిన్ రోడ్. జక్కా వెంకయ్య ఆఫీస్ సెంటర్. రహమత్ నగర్ సెంటర్. మిట్టమీద ఆటో స్టాండ్. ప్రాంతాలలో అన్ని జెండాలు ఆవిష్కరించారు.కొండా ప్రసాద్. బాబు. కష్ణమూర్తి. యు. శీను. ఎస్ వెంకయ్య, తిరుపాలు. రవి, మునికష్ణ, ప్రతాప్ ఉన్నారు.



1,23 డివిజన్లలో..



20,21వ డివిజన్లలో..



32వ డివిజన్‌లో..



36వ డివిజన్‌లో..



16వ డివిజన్‌లో..



ఆవాజ్ సెంటర్‌లో..



స్టోన్ హౌస్‌పేటలో..



కందుకూరులో...



దేవరపాలెంలో..



మద్రాస్ బస్టాండ్‌లో..



జెవివి ట్రస్ట్‌లో...



పొదలకూరులో..



శెట్టిగుంట రోడ్డులో..



11వ డివిజన్‌లో..



26 వ డివిజన్‌లో..



యుటిఎఫ్ కార్యాలయంలో..

వాడవాడలా మే డే వేడుకలు

మేడేను పురస్కరించుకుని సోమవారం జిల్లా వ్యాప్తంగా సిపిఎం, సిపిఐ నాయకులు ఎర్రజెండాలు ఆవిష్కరించారు. ఈ మేరకు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం దేశంలో కార్మికులకు, ప్రజలకు కేంద్రం చేస్తున్న దుర్మార్గాలను వివరించారు...


ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అన్నారు. సోమవారం మేడే సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో జెండా ఎగురవేశారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు హరించిపోతున్నాయని, ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు జెండాని అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.రాధమ్మ జెండా ఎగరవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవిశివప్రసాద్ మాట్లాడారు. అనంతరం గర్ల్స్ హైస్కూల్ వద్ద జెండా ఆవిష్కరణ ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం చావడి వద్ద హెల్త్ యూనియన్ నాయకుడు జిలాని భాషా జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ బస్టాండ్ వద్ద సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య జెండా ఎగరవేసి వందనము సమర్పించారు. ఆయన అద్భుతమైన మేడే పాట పాడి అందర్నీ ఆకర్షించారు. ఎల్ఆర్ పల్లి శాఖ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్వర్గీయ డాక్టర్ బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి తనయుడు బొమ్మిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు గంగాధర్, శివయ్య, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, ఆళ్ల హాజరత్తయ్య, అవాజ్ జిల్లా నాయకులు యస్థాని, మహబూబ్ భాషా, నందా శీను, బాలాజీ, వాగాల పెంచలయ్య, రమణయ్య, ఎస్.పద్మ, వి.పద్మ, కొండా లక్ష్మమ్మ, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



కావలిలో...

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా సోమవారం పలుచోట్ల పతాకావిష్కరణలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక వెంగళరావునగర్‌లో సిపిఎం సీనియర్ నాయకులు భోగిశెట్టి వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. అనంతరం శాంతినగర్‌లో సిపిఎం సీనియర్ నాయకులు పి.సత్యనారాయణ, సిపిఎం జెండాను ఎగరవేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు, అవలంబిస్తున్నాయన్నారు. కష్టజీవులు ఐక్యంగా పోరాడి, వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఎం.వెంకయ్య, పోస్టాఫీసు దగ్గర కలేషా, మున్సిపల్ ఆఫీసు వద్ద సిఐటియు నాయకులు కృష్ణమోహన్, స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద షేక్ రెహానా బేగం జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం నుండి బిపిఎస్ సెంటర్, కూరగాయల మార్కెట్, కోర్టు మీదుగా ఉదయగిరి కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు ఎస్.కె.రెహానా బేగం, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య, నాయకులు ఎస్.వెంకయ్య, ఎస్.కె.అమీర్‌బాషా, పి సుబ్రహ్మణ్యం, కే చెన్నయ్య, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, పి.పెంచల నరసింహ, కే జాన్, తురక సీనయ్య, బి.మహేష్, జేమ్స్, ఎస్.ఆనంద రావు, పి పోలయ్య, మున్సిపల్ కార్మికులు స్కూల్ స్వీపర్లు, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ వర్కర్లు, సిఐటియు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

యు.ఇ.ఇ.యు ఆధ్వర్యంలో : స్థానిక ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట ఉన్న యుఇఇయు కార్యాలయం వద్ద యూనియన్ బాధ్యులు పి.అంకయ్య ఆధ్వర్యంలో "మేడే" పతాకాన్ని సోమవారం ఎగురవేశారు. కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు వేదమణి, నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి ప్రధాన తపాలా కార్యాలయంలో మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం తపాలా ఉద్యోగులు, కార్మిక, కర్షక వర్గాలతో కలిసి ఎన్ఎఫ్‌పిఇ ఆధ్వర్యంలో ఘనంగా మేడే సంబరాలు జరుపుకున్నారు. తపాలా ఉద్యోగులు మేడే వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎం.జి.కె.సాయి, షేక్ అజీజ్, జి.రంగబాబు, ఎస్.బాబు, పి. శ్రీనివాసులు, పెన్షనర్స్ నాయకులు షేక్.కాలేషా, సిఐటియు నాయకులు, తపాలా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కార్మికుల దినోత్సవం సందర్భంగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు "మేడే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా టిఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించి, కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.


ఎఎస్‌పేట

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట మండలంలో సిపిఎం నాయకులు మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఎఎస్‌పేట, గుడిపాడు గ్రామాలలో మేడే జెండాను మండల కార్యదర్శి అస్గాంనఘరఖన్ సెంటర్లో, బస్టాండ్ సెంటర్లో సిఐటియు నాయకుడు గయాజ్ జెండాను ఆవిష్కరించారు. గుడిపాడులో సిపిఎం నాయకుడు వేణుగోపాల్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు లక్ష్మీపతి మాట్లాడుతూ మేడే గురించి వివరించారు. సమాజంలో కులవ్యవస్థ రూపుమాపాలని, పెరిగిన రేట్లను పేదలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో అవాజ్ కమిటీ మండల కార్యదర్శి నిషర్ అహ్మద్, సలం ఆటో యూనియన్ నాయకుడు అక్బర్, తదితరులు పాల్గొన్నారు.


ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు గ్రామంలో మే డే సందర్భంగా సోమవారం సిపిఎం, సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మైపాడు సెంటర్లో ఎర్రజెండాను ఎగరేశారు. అనంతరం ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం కార్మికుల శ్రామికులందరూ ఏకమవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, మండల డివైఎఫ్ఐ కార్యదర్శి చీమకుర్తి శ్రీనివాసుల రెడ్డి, చీమకుర్తి రామిరెడ్డి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.


వరికుంటపాడులో...

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని సబ్‌స్టేషన్ వద్ద మండల సిఐటియు కమిటీ అధ్యక్షులు వై.రమణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మట్టే హరినారాయణ, ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని సోమవారం ఎగరవేశారు. కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని జరుపుకొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు ఈగ సీనయ్య, రామ్ కుమార్, మహేంద్ర, మనోజ్, ప్రసాద్ రెడ్డి, జి.ఏసు, చెన్నారావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.


బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశ వర్కర్లకు, మిడ్డే మీల్స్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు రెహనా బేగం పేర్కొన్నారు. మే డే సందర్భంగా సోమవారం బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో సిపిఎం జెండాను జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు రెహనా బేగం, బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య ఎగరవేశారు. కార్యక్రమంలో బోగోలు మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్ కె అన్వర్ భాషా, మండల కమిటీ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్ వర్కర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ వర్కర్లు, కార్మికులు చైతన్య ,బండి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : మడలంలో వాడవాడల రెపరెపలాడిన సిఐటియు సిపిఎం ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ప్రపంచ మేడే దినోత్సవ సందర్భంగా సోమవారం కొండకింద గ్రామాలు స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎంపిటిసి కాకు విజయ, ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ కార్యాలయంలో సిఐటియు మండల అధ్యక్షులు ఈ తిరుపతయ్య సోమవారం జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దీన్ బాషా, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్థాని, సుదర్శన్ వైఎస్ఆర్ యూనియన్ నాయకులు నారాయణరావు, ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు, అకౌంటెంట్ విజయ్ బాబు, సిఐటి నాయకులు గడ్డం నాగేశ్వరరావు, మహిళ ఐద్వా నాయకురాలు కామాక్షమ్మ, బత్తల నాగరాజు, పందిల వెంకటేశ్వర్లు, ఏడుకొండలు కూర్మయి పెంచలరాజు ప్రజా సంఘాలు అన్ని యూనియన్లు నాయక్ కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలోనూ, అల్లూరు రోడ్డు, దామవరం, నారాయణపురం, సున్నపుబట్టి, రామలింగాపురం, అనంతరం, దగదర్తిలోని సబ్ స్టేషన్‌లో జెండాను ఎగరవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కర్ర పోలయ్య, గోపసాని రమేష్, మారుపోయిన వెంకటరమణయ్య, చల్ల మాల్యాద్రి, మంద మహేష్,


దగదర్తిలో..

కాలేషా, మంద శీనయ్య, గురజాల వెంకటేశ్వర్లు, దేవా, ఆటో కార్మికులు నారాయణ, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సంగం : విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మే డే సందర్భంగా సోమవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గిరాల సూరిబాబు సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : మేడే సందర్భంగా సోమవారం బుచ్చిరెడ్డిపాళెం తహశీల్దార్ ఆఫీస్ సెంటర్ లో సిఐటియు ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో తహశీల్దారు వీర సుధీర్ బాబు మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి ప్రజలు పనుల నిమిత్తం వస్తూ ఉంటారని, ఎండలు తీవ్రంగా ఉండడంతో వారి దాహార్తిని తీర్చేందుకు ఆటో కార్మికులు ఎక్కడ ఏర్పాటు చేసినందుకు వారిని అభినందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, ఆటో స్టాండ్ కార్యదర్శి రాధయ్య, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని గద్దె దింపేంతవరకు అన్ని పక్షా లు ఏకమై పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు కామ్రేడ్ ముత్యాల గురునాథం పిలుపు ఇచ్చారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం కార్యాలయంలో ఆయన జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, షేక్ జానీ బాషా, ఆరి మాల్యాద్రి, మొలతాటి సీనయ్య, షేక్ ఖాదర్ బాషా, దత్త శ్రీ కోటయ్య, రేకులగుంట అంకయ్య, ఎల్‌వి శేషమ్మ, అన్నపూర్ణమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.


కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాలెంలో కార్మిక జెండాను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తలారి నరసింహం, విడవలూరు దేవానంద్, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని మైథిలి సెంటర్, బజార్ సెంటర్, మసీదు వీధి, గాంధీ సంఘం, నేతాజీ నగర్, పెద్ద పడుగు పాడు, పోతిరెడ్డి పాలెం, గంగవరం, పాటూరు, బంగ్లా సెంటర్, సిపిఎం సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జెండాలు ఆవిష్కరణలు చేశారు. మేడేను ఉద్దేశించి సిపిఎం


కోవూరులో...

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడారు.కార్యక్రమంలో శేషయ్య, బాబు, రమేష్, కాలేషా, శేషమ్మ, సుజాతమ్మ, హరి, సురేంద్ర, రమేష్, అబ్రో, సురేష్, ఖాదర్ బాషా, భాస్కర్, బుజ్జయ్య, మోహన్, సర్దార్, వెంకటేశ్వర్లు, కరిముల్లా, బాషా, గోవర్ధన్, శివ, మాబాషా, తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య జెండాను ఎగురవేశారు. ఇస్కపల్లిలో సిఐటియు మండల కార్యదర్శి బతుల రత్నయ్య జెండా ఆవిష్కరించగా, శాఖాసభ్యులు చిన్న తిరుపాలు చిన్నయ్య పాల్గొన్నారు. అల్లంపాడు, శెట్టిసముద్రంలో ఐద్వా మండల కార్యదర్శి గౌరవరం శ్యామలమ్మ జెండా ఆవిష్కరించగా, కృష్ణాపురం, చిన్న మాచనూరు, రామానాయుడుపల్లి, నందవరం, డిసిపల్లి గ్రామాల్లో జెండా ఎగురువేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ డి రహమతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, అధ్యక్షులు శ్రీనివాసులు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఖాజా రహమతుల్లా, కే సుధాకర్, జిల్లా కౌన్సిల్ ఖాజా రసూల్, సిపిఎం సీనియర్ నాయకులు మునగాల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మే డే సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ రైతు సంఘం మండలకార్యదర్శి గంగినేని నారాయణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సీతారామపురం : సిఐటియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ఎర్రజెండా రెపరెపలాడింది. సిఐటియు మండల కార్యదర్శి కోడె రమణయ్య మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలు చేస్తున్న బిజెపి లాంటి మతోన్మాద పార్టీలను తరిమి కొట్టాలన్నారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికులంతా ఏకం కావాలన్నారు. మండల సిఐటియు అధ్యక్షుడు రామిరెడ్డి కార్మికులు పాల్గొన్నారు.


అల్లూరులో...

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక బసవారెడ్డి శంకరయ్య భవనం సిపిఎం కార్యాలయంలో సోమవారం ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ముందుగా జెండాను ఎగరవేసి పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరు టౌన్ శాఖ కోశాధికారి షేక్ అబ్దుల్ రషీద్



కోవూరు గూడ్‌షెడ్ ఆధ్వర్యంలో...

మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది అసువులు బాసారని విచారం వ్యక్తం చేశారు. చింతల వెంకయ్య, వాసా రఘురాంరెడ్డి, ఎరబోలు రవీంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, నేతగానే రమణయ్య, రాగాల ఆదెయ్య తదితరులున్నారు.



ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు భవన నిర్మాణ కార్మిక సంఘం, విద్యుత్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్లో ఉండే సిపిఎం జెండాను సీనియర్ నాయకులు వేము పెంచలయ్య, వ్యవసాయ సొసైటీ ఆఫీస్ వద్ద ఉన్న భవనిర్మాణం కార్మిక సంఘం జెండాను మీరా మొహిద్దీన్ బద్వేల్ సెంటర్ వద్ద ఉన్న సిఐటియు జెండాను రహమతుల్లా, కరెంటు సబ్‌స్టేషన్ వద్ద కరెంటు యూనియన్ జెండాను బషీర్ ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య, మండల నాయకులు గంగినేని సుబ్బరాయుడు, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ భాషా మేడేనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్ జకరయ్య, సంధాని, నరసింహులు, తిరుపాలు, ఫక్రుషా, శామ్యూల్, భవన నిర్మాణ కార్మికులు, కరెంటు యూనియన్ నాయకులు హరి, రఫీ, ఆశిక్, వసీం, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-విడవలూరు : మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మేడే సందర్భంగా సోమవారం సిపిఎం సీనియర్ నాయకుడు మైపాటి పాపయ్య, తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ అలగానిపాడు గ్రామంలో పుట్టి దేశ చరిత్రలో నిలిచిన కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు సానుభూతిపరులు తదితరులున్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు రూరల్‌లోని పాతవెల్లంటి, కొత్తవెల్లంటి గ్రామాల్లో సిపిఎం నాయకులు మేడే సందర్భంగా సోమవారం ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందర్య జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాతవెల్లంటి శాఖాకార్యదర్శి పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రమణ్యం, పాదర్తి పెదపెంచలయ్య, వన్నం రామచంద్రయ్య, పాదర్తి మస్తానయ్య, పాదర్తి వెంకటరమణయ్య, పాదర్తి రవి, పాదర్తి మస్తానయ్య, నారాయణ, మదన్‌తేజ, నాని, నాగరాజు, సురేష్, మధు, అనిల్, చిరంజీవి, వన్నం వెంకయ్య, కృష్ణయ్య, దేవరాల సుధీర్, పెంచలకుమార్, తదితరులు పాల్గొన్నారు.



కొత్తవెల్లంటి శాఖా కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, నాయకులు టి.పెంచలయ్య, చెంచురామయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇరుగ్రామాల సిపిఎం నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించి, నెల్లూరులోని ప్రచారభేరి ముగింపు బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు.

భీమవరం సొసైటీ చైర్మన్‌గా మాధవరెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని భీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా సోమల మాధవరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షులుగా నియమించిన మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు తక్కువ ధరలకే సరఫరా చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్మోహన్ రెడ్డి, ఏపిలిగుంట ఎంపిటిసి హజరత్ రెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డి, కేతా మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రవీంద్రబాబు, సొసైటీ సూపర్ వైజర్ వేంకటేశ్వర్లు, సిఇఒ మల్లికార్జున్ రెడ్డి, మౌలాలి, వెంగళ రెడ్డి తదితరులున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి : నాయకులు మనస్పర్ధలను వీడి పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కలిసి పని చేద్దామని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక చెంచలబాబు అతిథి గృహంలో క్లస్టర్ బూత్ లెవల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఎ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పాల్గొన్నారు. మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మాజీ మండల కన్వీనర్ వెంకటస్వామి, ఓబుల్‌రెడ్డి, బీసీ నాయకులు నరసింహారాజు, నాయుడు, మహబూబ్ బాషా, షేక్ కాంసా, సయ్యసంధాని, శివకృష్ణ, రామ్మోహన్ పాల్గొన్నారు.

బొల్లినేనిని అడ్డుకున్న కార్యకర్తలు

ప్రజాశక్తి-ఉదయగిరి : నాలుగేళ్లు కనపడని వారు ఇప్పుడెందుకు వస్తున్నారంటూ మాజీ ఎంఎల్ఎ బొల్లేని వెంకటరామారావును టిడిపి కార్యకర్తలు ప్రశ్నించారు. సోమవారం స్థానిక చెంచలబాబు అతిథి భవనంలో ఏర్పాటుచేసిన మండల క్లస్టర్ బూత్‌లెవల్ సమావేశం రసాభాసగా మారింది. వెంటనే స్పందించిన మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచల బాబు యాదవ్ సర్ది చెప్పడంతో వాగ్వివాదం సర్దుమణిగింది. ప్రతి పంచాయతీ నాయకులే ప్రాతినిధ్యం వహించాలని ఈ విషయంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో నాయకులు కార్యకర్తల ఆగ్రహాన్ని తాత్కాలికంగా ఆపారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక నూతన తహశీల్దార్‌గా సోమవారం చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన విడవలూరు మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ ఉండేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సత్వరమే పాటుపడుతానని హామీనిచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీరామకృష్ణను కలిగిరి మండలానికి బదిలీ చేశారు.

వారసత్వంగా హత్యా రాజకీయాలు

ప్రజాశక్తి-కలిగిరి : హత్యా రాజకీయాలు సిఎం జగన్మోహన్ రెడ్డికి వారసత్వంగా ఉన్నాయని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వివేక హత్య కేసు నుంచి ఎంపి అవినాష్ రెడ్డి తప్పించేందుకు ఢిల్లీ పెద్దలు దగ్గరకు పదేపదే వెళుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.వెంకటకృష్ణారెడ్డి, సిహెచ్ తాతయ్య, వెంగపనాయుడు, కె.చంద్రమౌళి, పి.సుబ్బారావు, స్వర్ణ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణంలో నివాసం ఉంటున్న పురిణి.మల్లిఖార్జున, మహేష్ తండ్రి పురిణి రమణయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న పేదలందరికీ చికెన్ బిర్యానీ, స్వీట్స్‌తో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు వారి తండ్రి జ్ఞాపకార్థంగా పేదలకు ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు.


పండ్లు అందజేస్తున్న దృశ్యం

రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంచి పరమేశ్వర రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిత్యం రోగులకు ఉచిత భోజనం అందజేస్తున్న కంచి పరమేశ్వర రెడ్డి తన పుట్టినరోజు పురస్కరించుకొని వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ శేషారత్నం చేతుల మీదుగా రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి వేణుగోపాల్ రెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, నారాయణ రావు, శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్, యానాద్ రెడ్డి, కంచి పరమేశ్వర రెడ్డి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

పశువుల కాపరులకు సూచనలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కనియంపాడు, రామదేవులపాడు గ్రామాలలోని పశువుల కాపరులకు సోమవారం ఎస్ఐ విజయ శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గ్రామాల్లో బర్రెలు గొర్రెలు దొంగతనాలు జరుగుతున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో పలు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు పశువులను విక్రయం చేసినప్పుడు వేరే ప్రాంతాలకు తరలించాల ంటే పంచాయతీ అధికారుల అనుమతి, ఆధార్ కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు.

10లోపు ఈకెవైసి చేయించాలి

ప్రజాశక్తి-కావలి : సర్వీసు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు 10వ తేదీ లోపల ఇ-కెవైసి చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ ఫోను తీసికొని ట్రెజరీకి వెళ్లాలన్నారు. సందేహాలకు 9985237349 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలానికి చెందిన చిరుతోటి కొండయ్య, రాజమ్మ వారి జ్ఞాపకార్థం నిమిత్తం వారి కుటుంబ సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం చలివేంద్రాన్ని సర్పంచ్ గండూరి మంజుల, ప్రభుత్వ వైద్య అధికారి కోర్ర చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వనాథరావు పేట వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు, జై భీమ్ అధ్యక్షుడు రవిచంద్ర, బిట్రగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్, విశ్వనాథరావు పేట వార్డు సభ్యులు బందు నిర్మల్, మానవ హక్కుల పరిరక్షణ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దాసరి సునీల్, వారి కుటుంబ సభ్యులు సుజన్‌కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు అంతం తథ్యం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో సాగుతున్న జగనాసుర రాక్షసపాలనకు అంతం తథ్యమని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఎం.సుబ్బానాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన జగనాసుర అవినీతి, నేరచరిత్రపై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అభివృద్ధిపై చర్చకు ఏ క్షణమైనా సిద్ధంగా ఉన్నానని, ఎంఎల్ఎ సవాల్ స్వీకరించాలన్నారు.

ఊరికి దూరంగా మద్యంషాపు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు బజార్ బంగారపు వీధిలో ఉన్న మద్యం షాపును మండల వైసిపి కన్వీనర్ మద్ది బోయిన వీరరఘు, బోగోలు ముస్లిం సోదరులు కలిసి సమస్యను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొని పోవడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి షాపును అక్కడ నుండి ఖాళీ చేయించి మే ఒకటో తారీకు నుండి ఇబ్రహీంపేట పెట్రోల్ బంకు పక్కన నూతనంగా నిర్మించిన దుకాణంలోకి మార్చారు. సోమవారం ఎంఎల్ఎ ఇంటికి వెళ్లి ఆయనకు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పెంచలయ్య, నాయబ్ రసూల్, ఏ కే సుందర్ రాజ్, గండూరి శీను, మేకల శ్రీను, నవాజ్, తోటపల్లి సాగర్, రమణయ్య, పెండ్లి వెంకటేశ్వర్లు, మద్దిబోయిన శేఖర్ యాదవ్, సాల్మన్ రాజ్, పాపయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కొడవలూరు : ట్రిక్ వాహనం ఢీకొట్టడంతో మోటార్ సైక్లిస్ట్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ సంఘటన మండలంలోని నార్తురాజుపాలెం ఆంజనేయ స్వామి గుడి వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ జి.సుబ్బారావు తెలిపిన వివరాల మేరకు.. కోవూరు మండలం, ఇనమడుగు టెంకాయతోపునకు చెందిన మన్నూరు అనీల్ కుమార్(35) గత మూడేళ్లుగా బజాజ్ ఫైనాన్స్‌లో కలెక్షన్ ఏజెంట్‌గా పని చేస్తున్నారు. నగదు వసూలు నిమిత్తం కొడవలూరు మండలం, యల్లాయపాలెం వెళ్లేందుకు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మోటార్ సైకిల్‌పై ఇంటి నుంచి బయల్దేరారు. నార్తురాజుపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద వెళుతుండగా, కావలి వైపు వెళుతున్న టాటా ఇన్ట్రా ట్రక్ వాహనం అతి వేగంగా వచ్చి బైక్‌ను వెనుక నుంచి ఢీకొంది. దీంతో మోటార్ బైక్‌తో సహా అనిల్ కుమార్ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడి అక్కడకక్కడే మృతి చెందారు. ట్రక్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయాడు. మృతుడి భార్య, తల్లిదండ్రులకు సమాచారం అందించామని ఎస్ఐ పేర్కొన్నారు.

అర్జీదారులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో స్పందన అర్జీదారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఇకపై ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు రెడ్‌క్రాస్ ద్వారా మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. వచ్చే వారంనుండి దూరప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులకు భోజన పొట్లాలను కూడా పంపిణీ చేస్తామన్నారు. మజ్జిగ దాత ఓరుగంటి వెంకటేశ్వర్లును అభినందించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, సభ్యులు పి.కొండలరావు, కూరపాటి కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా రగ్బీ జట్టు విజయం

ప్రజాశక్తి-కొడవలూరు : కర్నూలు ఆదర్శ విద్యా మందిర్ హైస్కూల్లో ఆది, సోమవారాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ జూనియర్స్ పోటీల్లో నెల్లూరు జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానం దక్కించుకుంది. గండవరంకు చెందిన షేక్ సిరాజ్, జె.జ్ఞానేష్ కుమార్, జె.సాగర్, కె.మహీధర్, షరీఫ్, ఫిరోజ్, కార్తీక్, శరత్, సాయి మహంత్. సూళ్లూరుపేటకు చెందిన పీ.జస్వంత్, పీ.మొహిత్యి, ఉదయగిరికి చెంది న టీ.మనోహర్, శశికుమార్, వెంకటేష్ లు ఉన్నారు. జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి, ఉపాధ్యక్షులు పి.రమేష్, జె.శ్రావణ కుమార్ కోచ్ దాసరి వంశీకుమార్ ప్రత్యేకంగా అభినందించారు.